జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొరకు
ఖమ్మం
శనివారం 25 జనవరి 2025



## రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోండి



## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
# వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- శాఖల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

4





## ఖమ్మం జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్
# అసోసియేషన్ ఎన్నికలు

ఖమ్మం జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నికలను ఈనెల 28 వ తారీఖున ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి మండలంలో ప్రచారాన్ని నిర్వహించారు.




## ప్రతి ఒక్కరూ రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేలా చూసుకోవడం మన కర్తవ్యం

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెహ్రూ యువ కేంద్ర, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచంలో రవాణా, రోడ్డు ప్రతి మనిషికి నిత్యావసరాలుగా మారాయని, ఒక్కొక్కరు ఒక్కో విధంగా రోడ్లను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రస్తుత రవాణా వ్యవస్థ ప్రయాణ సమయాన్ని తగ్గించినప్పటికీ, ఇది మానవ జీవితానికి ప్రమాదాన్ని కూడా పెంచిందన్నారు.



## బాలికలు గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి :** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలిక లకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సంరక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్ వైజర్లు ప్రేమలత, పుష్పాలత, డీసీపీఒ కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత, ఐసిపిఎస్, సఖి బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**పదేళ్ళు ఏమిచేయలేని వాళ్ళు మాట్లాడితే సహించేది లేదు.......**

**నిజమైన ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది....**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**




**నర్సంపేట :** నిజమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నిరుపేదలైన అర్హులందరికీ అండగా నిలుస్తుందని స్థానిక శాశనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలం గురిజాలలో జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, పదేళ్లలో ఏమి చేయలేని ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటు,ప్రజా పాలన అందిస్తున్నామని వివరించారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయనున్నాయని అన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నామని,నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం, పట్టణం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు, నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని,ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు, ఈ ప్రక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డులు, కొత్త ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ఇప్పుడు నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని నేరుగా తిరుగుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ప్రయివేట్ ఆసుపత్రుల్లో సేవలు అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు, అర్హత అలిగిన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డును పరిశీలించి సిజేరిన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు.

## అభివృద్ధి శిక్షణా తరగతుల ద్వారా యువతకు మహిళలకు చైతన్యం

### ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ

**హైదరాబాదు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యం అభివృద్ధి శిక్షణ తరగతులను స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నిర్వహించి యువత మరియు మహిళలలో చైతన్యం తీసుకొని వచ్చి ఉపాధి కల్పనకై కృషి చేయాలని ఆది లీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ తెలిపారు చిత్తూరు ఎంపి డి ప్రసాద్ రావు ని హైదరాబాదులోని గచ్చిబౌలిలో వారి స్వగృహంలో కలసి నైపుణ్యం అభివృద్ధి శిక్షణా తరగతులను ప్రోత్సహించే స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఎంపీ ప్రసాదరావు గారు సానుకూలంగా స్పందించారు త్వరలోనే ఆది లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలతో కలసి ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామాలలో నైపుణ్యం అభివృద్ధి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు

## నెహ్రూ యువ కేంద్రం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్

**జగిత్యాల :** పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా వివిధ మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు శుక్రవారం, శనివారం జరగనున్నాయిని. నిర్వాహకులు తెలిపారు. 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తేదిన బహుమతి ప్రధానోత్సవం చేస్తారని నిర్వాహకులు తెలిపారు .

# ప్రతి ఒక్కరూ రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేలా చూసుకోవడం మన కర్తవ్యం

**- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెహ్రూ యువ కేంద్ర, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచంలో రవాణా, రోడ్డు ప్రతి మనిషికి నిత్యావసరాలుగా మారాయని, ఒక్కొక్కరు ఒక్కో విధంగా రోడ్లను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రస్తుత రవాణా వ్యవస్థ ప్రయాణ సమయాన్ని తగ్గించినప్పటికీ, ఇది మానవ జీవితానికి ప్రమాదాన్ని కూడా పెంచిందన్నారు. ప్రతి సంవత్సరం, ట్రాఫిక్ ప్రమాదాలు వేలాది మంది ప్రాణాలను బలిగొంటున్నాయని, కోట్లాది మంది ప్రజలను తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయని పెర్కొన్నారు. ప్రతి సంవత్సరం 1,50,000 మందికి పైగా ట్రాఫిక్ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు చెపుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా విధానాలను పాటిస్తే ట్రాఫిక్ ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చని అన్నారు. భారతదేశంలో 72 శాతం ట్రాఫిక్ ప్రమాదాలు అతివేగం కారణంగా సంభవించాయి. రోడ్డుకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ వాడడం వంటివి చాలా సాధారణ కారణాలని అన్నారు. కారు ప్రమాదాల బారిన పడిన ప్రతి ముగ్గురిలో ఇద్దరు 18 మరియు 45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు వున్నారని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు పరధ్యానం కలిగించే ప్రధాన వనరులలో ఒకటి సెల్ ఫోన్‌లు. మోటారు వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఫోన్‌లో మాట్లాడటం లేదా సోషల్ మీడియాను బ్రౌజ్ చేయడం చాలా ప్రమాదకరం అన్నారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని, ర్యాష్ డ్రైవింగ్, త్రీబుల్ రైడింగ్, కారు డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ఉపయోగించాలి. అదేవిధంగ సైక్లిస్ట్ హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్, ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి, శ్యామలదేవి, షారుఖ్ ఇమ్రాన్,(జాగ్రుతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ) సునంద లెక్చరర్, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-శాఖల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**-మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి







మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై నెలలోపు ఎట్టి పరిస్ధితులలోనూ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో ఉపయోగించే సిమెంట్, ఐరన్, కాంక్రీట్, మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన సందర్భంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రకియ జరుగుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఆర్.ఐ. వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి మండలంనాయకులు





కారేపల్లి, జనవరి 24, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ వాంకుడొత్ సామ్య నాయక్, మడంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాణోత్ రమేష్ నాయక్ తండ్రి బాణోత్ మాన్య నాయక్, గిద్దవారి గూడెం చెందిన అంగన్వాడీ కార్యకర్త కెలోత్ సింగమ్మ లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం వారి దశదిన కార్యక్రమానికి మండల నాయకులు హాజరై చిత్ర పటానికి పూలతో ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాణోత్ దేవుల నాయక్, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీటీసీలు భూక్య సోని జామ్లా, మూడ్ జ్యోతి మోహన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు లావుడియా ఈర్యా నాయక్, నాగండ్ల జగన్, పోలూరి రామారావు, అజ్మీర వీరన్న, గుండ్ల జగన్నాదం, అజ్మీర వీరు, వాంకుడొత్ కృష్ణ, జర్పుల ప్రసాద్, వాంకుడొత్ కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభం అయిన నూతన డాన్స్ అకాడమీ

**-సాంప్రదాయ నృత్యాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతఎంఈఓ**







మధిర ఆర్సి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారుడు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అండ్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత కళ్యాణపు నాగరాజు పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నూతనంగా స్వచ్ఛమైన కూచిపూడి, భరతనాట్యం, జానపదం, వెస్టన్ నృత్యాలు నేర్పేందుకు ఏర్పాటు చేసిన కళా నృత్య కళానికేతన్ ని శుక్రవారం అతిథుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. మధిరలో గత 15 సంవత్సరాలుగా జిల్లా రాష్ట్ర స్థాయిలలో తన శిష్యులను బహుమతులు సాధించే విధంగా చేసిన ప్రముఖ కళాకారుడు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య శిక్షణ కేంద్రంని మీ పిల్లలలో సృజనాత్మక నృత్య కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు,మధిర యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టివి9 అప్పారావు కు ఉత్తమ పురస్కార అవార్డ్

**-5 గ్రాముల గోల్డ్ కాయిన్ ను అందజేసిన సంస్థ వైస్ చైర్మన్, సీఈఓ**



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

టివి9 న్యూస్ ఛానల్ సంస్థ ఏర్పడి 20 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా హైద్రాబాద్ లో 21వ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఏర్పడిన నాటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నిర్విరామంగా 20 ఏళ్లుగా స్టాఫ్ కెమెరా మెన్ గా పని చేస్తున్న ఆలస్యం అప్పారావు ను సంస్థ వైస్ చైర్మన్ రామారావు,సీఈఓ వరుణ్ దాస్,మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్ జ్ఞాపికతో పాటు 5 గ్రాముల గోల్డ్ కాయిన్ ను బహుకరించి ఘనంగా సన్మానించారు. 20 ఏళ్లుగా నిబద్ధతో కెమెరా మెన్ గా పని చేస్తున్న అప్పారావు కు పలువురు అభినందనల వర్షం కురిపించారు.

# ఆడపిల్ల ఇంటికి దీపం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి..**





**తల్లాడ, జనవరి 24 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

సమాజంలో ఆడపిల్ల ఇంటికి దీపం లాంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి అన్నారు. తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బాలికల ఆవశ్యకత గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గిరిజ, అంగన్వాడీ టీచర్ కోపెల మీనా, ఆయా ఇశ్నపల్లి ఇన్నర్సు పాల్గొన్నారు.

## ఖమ్మం శ్రీ చైతన్య గ్లోబల్ విస్టా స్కూల్లో జరిగిన ఉడాన్ స్పోర్ట్స్ మీట్ 2025 లో

# సెంచరీ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం ఖమ్మం శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ గ్లోబల్ విస్టా స్కూల్ ఉడాన్ స్పోర్ట్స్ మీట్ పుట్టకోట ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మూడు జిల్లాలు, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి వరంగల్, జిల్లాల అండర్ 14, అండర్ 12, అండర్ 10, మరియు 4కి100 రిలే , 80 మీటర్స్, 300 మీటర్స్ అథ్లెటిక్స్ , వాలీబాల్, చెస్, క్యారమ్స్, కోకో, ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం అకాడమీ విద్యార్థి అథ్లెటిక్స్ నేషనల్ కోచ్ ఎండి గౌస్ సమక్షంలో కోచింగ్ తీసుకుంటున్న ఖమ్మం సెంచరి హై ప్రొఫైల్ హై స్కూల్ విద్యార్థి శుక్రవారం జరిగిన ఆటల పోటీలలో వేములకొండ చరణ్ గౌడ్ , 80 మీటర్లు మరియు 400 వందల మీటర్ల పరుగు పందెంలో మొదటి, రెండవ బహుమతులను సాధించడం జరిగింది. అదేవిధంగా వేములకొండ అభిషేక్ గౌడ్ కూడా ఈ టోర్నమెంట్లో 4కి100 రిలే పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించడం జరిగింది. వీరిద్దరూ అన్నదమ్ములు కావడం విశేషం వీరిద్దరిని సర్దార్ పటేల్ స్టేడియం నేషనల్ అథ్లెటిక్స్ కోచ్ ఎండి గౌస్, హలీమ్, సెంచరీ హై ప్రొఫైల్ హై స్కూల్ ప్రొప్రైటర్, ప్రిన్సిపల్ దొండపాటి ప్రభాకర్ రావు మరియు స్కూల్ పి ఈ టి వీరబాబు, ఉపాధ్యాయులు తదితరులు బహుమతులు పొందిన ఇద్దరు అన్నదమ్ములకు అభినందనలు తెలియజేశారు.

# ఖమ్మం జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలు




**కారేపల్లి, జనవరి 24, ప్రజా జ్యోతి:**

ఖమ్మం జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నికలను ఈనెల 28 వ తారీఖున ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి మండలంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా బందారు శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రెల నాగేశ్వరరావు, కోశాధికారిగా భూక్య బాలాజీ లు టీవీ గుర్తు పై పోటీ చేస్తున్న అభ్యర్థులను మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులతో ప్రచారాన్ని నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బందారు శేషగిరిరావు, మర్రెల నాగేశ్వరరావు, భూక్య బాలాజీ, సింగరేణి మండల అధ్యక్షుడు ఆదినారాయణ, రాధాకృష్ణ, పిచ్చయ్య ,రెడ్డి, రియాజ్ ,ప్రేమ్, బాబా, చంటి, ప్రసాద్, వినోద్, భావ్ సింగ్, అన్వర్, షేక్ ఉస్మాన్, ఏపూరి నారాయణ ,పెంట్యాల వెంకటరావు, వడ్డేటి సుధాకర్, షేక్ యాకుబ్ పాషా, సచ్చు వీరబాబు ,షేక్ యాసిన్, జగదీష్ ,ఉపేందర్, చోల్లేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మెగాస్టార్ చిరంజీవి ఆటకావాలా పాట కావాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సాయంత్రం 6 గంటలకు మొగిలి ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పాటలతో డాన్సులతో ఆట కావాలా పాట కావాలి కావాలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ కళాపోషకులు కళాభిమానులు చిరంజీవి అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ కన్వీనర్ సభాధ్యక్షులు జిల్లా లక్ష్మీనారాయణ కోరినారు. ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ విశిష్ట అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, సాయి శ్రీ డెవలపర్స్ అధినేత కమర్తపు శ్రీధర్, జబర్దస్త్ ఫేమ్ కంత్రాతి చంద్రశేఖర్, జీ తెలుగు అమ్మాయిగారు సీరియల్ ఫేమ్ కుమారి హిమవర్ష, చిరంజీవి అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు ఇంటర్నేషనల్ అవార్డు విన్నర్ ప్రముఖ గాయనీయమణి వంజా మాలతి నాయుడు, ప్రముఖ భక్తి గీతాలు గాయకులు నాగసాయి మరియు కార్యక్రమ ఆర్గనైజర్ పేరం నవీన్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా ఖమ్మంలో ఉన్న కళాభిమానులు, ప్రేక్షక దేవుళ్ళు, చిరంజీవి అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
-జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు.గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# సీబీఫ్ సేవలు అమూల్యం

- డి.డి కస్తాల సత్యనారాయణ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నిరుపేద బడుగు బలహీన వర్గాల జీవన పోష కోసం చేగువేరా భూపతి ఫౌండేషన్ సంస్థ నిస్వార్ధంగా పనిచేస్తుందని సేవలు అమూల్యమని ఖమ్మం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ అన్నారు. స్థానిక రాపర్తి నగర్ లోని శుక్రవారం నాడు ఆయన చేగువీర ఫౌండేషన్ సిబిఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి చేగువీర భూపతి ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడినారు ఇప్పటివరకు ఈ సంస్థ 650 కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని ఆకలి మంటలను తీర్చడం అమోఘమని మునుముందు ఈ సంస్థ మహా వృక్షాల విస్తరించి పేదలకు మరింత ఆదుకోవాలని అందువల్ల తనకు సహాయం సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని హామీ ఇచ్చారు తదనంతరము ఈ సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ జి చంద్రశేఖర్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా ఏమి ఆశించకుండా నిస్వార్ధంగా ప్రేమించడమే చేగువేరా భూపతి ఫౌండేషన్ యొక్క ఉద్దేశమని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు గంటా భీమయ్య ఆర్ఎంపీల వీరభద్రం మాచర్ల కొండలరావు పాడిశాల వెంకన్న కొండ సందీప్ గంటా కృష్ణ, గొట్టిపర్తి శీను,రాధిక,లతా తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500 మీటర్ల జెండా ర్యాలీ








ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జనవరి 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో దేశభక్తి , ఐక్యతా , స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు , ఉపాధ్యాయులు 500 మీటర్ల జెండా ర్యాలీని నిర్వహించారు . జడ్పీ సెంటర్‌లో ప్రారంభమై చర్చి కాంపౌండ్‌లో ముగిసిన ఈ ర్యాలీలో 150 మందికి పైగా విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది చురుగ్గా పాల్గొని ర్యాలీ పొడవునా దేశభక్తి , ఐక్యత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్నారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం రాంకీ , ఆర్ ఐ , క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ రేఖ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసింహారావు లు పాల్గొని మాట్లాడారు . నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ ద్వారా ఈ కార్యక్రమం యువతరాన్ని ఐక్యత , బాధ్యత , దేశభక్తి విలువలతో ప్రేరేపించడానికి ఒక సమిష్టి కృషిని ప్రదర్శించిందని కొనియాడారు . దేశం యొక్క గొప్ప వారసత్వాన్ని జరుపుకోవడంలో , జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడంలో , రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గౌరవించాలని , పటిష్టమైన , సమ్మిళిత దేశం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు , ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం అన్నారు . ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు డీజీఎం రమణారెడ్డి , ఏజీఎం రాంకి అభినందించారు . ర్యాలీలో పాల్గొన్న యువకుల ఉత్సాహాన్ని వారు ప్రశంసించారు.

# నర్సింగ్ కళాశాల, పాలేరులో అవుట్ సోర్సింగ్ నియామకాల తాత్కాలిక మెరిట్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ

-నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డిసెంబర్ నెలలో 7 వ తారీఖు నుండి 14వ తారీఖు మధ్య కాలంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పాలేరు లో అవుట్ సోర్సింగ్ ఆధారంగా వివిధ కేటగిరీల పోస్టుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి దరఖాస్తులను పరిశీలించి తాత్కాలిక మెరిట్ జాబితాను సిద్ధం చేసి ఖమ్మం జిల్లా వెబ్‌సైట్ https://www.khammam.telangana.gov.in లో ప్రదర్శించినట్లు ఆమె తెలిపారు. ఇట్టి మెరిట్ జాబితా పై దరఖాస్తుదారులు తమ అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఈ నెల 25 నుండి 28 లోపు పత్రాలతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, పాలేరు, ఖమ్మంలో సమర్పించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి వెలుగు

-సిడిపిఓ నిర్మల జ్యోతి





**కల్లూరు జనవరి 24 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇంటికి దీపం ఎంత అవసరమో ఆడపిల్ల అంత అవసరమని,ఆడపిల్ల ఉంటేనే ఇంటికి వెలుగని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు.శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల యొక్క ప్రాధాన్యత గురించి వివరిస్తూ వారి వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాల్సిన ఆహార అలవాట్లు గురించి వివరించారు.ఆడపిల్లలకి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల గురించి తెలియజేశారు.బేటి బచావో బేటి పడావో,సుకన్య సమృద్ధి యోజన బాల్య వివాహ నిరోధక చట్టం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, బాలల హక్కుల గురించి పిల్లలకి వివరించారు.ఆడపిల్ల ఉన్న ఇల్లు ప్రకాశవంతంగా ఉంటుందని, ఇల్లాలు ఇంటిని చక్కబెడుతుందని, ఆడపిల్ల ఇంటికి వెలుగని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్‌కనకదుర్గ,సూపర్వైజర్లు,వెంకటమ్మ,సంధ్యారాణి, సుజాత,భవాని,గురుకుల ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

# మలాథిన్ తో దోమలు మటాష్



**కల్లూరు జనవరి 24(ప్రజా జ్యోతి):**

గత వారం నుండి దోమలు విపరీతంగా పెరగడంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు శుక్రవారం తమ సిబ్బందితో గ్రామ వీధులన్నీ ఫాగింగ్ చేయించి ప్రజలను దోమల భారీ నుండి కాపాడినందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇలాగే దోమలు పూర్తిగా నివారించేంతవరకు పది రోజులకు ఒకసారి ఫాగింగ్ చేయించి ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాలని,పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గ్రామాన్ని చక్కదిద్ది గ్రామ ప్రజల ఆనందంలో పాలుపంచుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది జానపాటి మల్లేష్,బట్టు శ్రీనివాసరావు,తడికమళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు ఖమ్మంలో ఘనంగా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి.తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకున్న ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ శ్రేణులు,బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, అభిమానగణం అపూర్వ స్వాగతం పలికారు.ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న ఎంపీ వద్దిరాజుకు పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చుతూ,డప్పుచప్పుళ్లు,గిరిజన మహిళలు తలపై బిందెలు పెట్టుకుని నృత్యాలు చేస్తూ,పెద్ద ఎత్తున పూలు జల్లుతూ,నినాదాలిస్తూ అపూర్వ స్వాగతం లభించింది.మహిళలు కొబ్బరికాయలు కొట్టి,వేద పండితులు నందుల సాయిరాం శర్మ,నందుల శ్రీనివాస్ శర్మలు ఆశీర్వచనాలు పలుకుతూ ఎంపీ రవిచంద్రకు స్వాగతం చెప్పారు.పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ విశేష సంఖ్యలో ఉన్న అభిమానులు ఖమ్మం నగరంలో పలుచోట్ల హోర్డింగ్స్, రౌండ్స్, కటౌట్స్,బెలూన్స్ ఏర్పాటు చేశారు.క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలకు మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ సమన్వయకర్తగా వ్యవహరించి స్వాగత వచనాలు పలికారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్,వరంగల్, సూర్యాపేట జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది వేడుకలలో పాల్గొని ఎంపీ వద్దిరాజుకు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ కృష్ణ,దిండిగాల రాజేందర్,పగడాల నాగరాజు,తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, బెల్లం వేణు,గుండ్లపల్లి శేషగిరిరావు,పగడాల నరేందర్,బానోతు కృష్ణ తదితరులు ఎంపీ రవిచంద్రకు గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజును మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వర్ రావు,వనమా రాఘవ,పెద్దిరెడ్డి రాజా, తాళ్లూరి హనుమంతరావు,తీగల విజయ్,గాలి శ్రీనివాస్, దుగ్గిదేవర వెంకట్ లాల్, నాగసాయి రాజశేఖర్,కనకేష్ పటేల్,చందా గోపీ,బాపట్ల మురళి తదితరులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ వద్దిరాజు అనుచరులు రాపర్తి రాజా,వెంపటి ఉపేందర్,సుంకర చిరంజీవి,నానబాల హరీష్, బోయిన కార్తీక్,గౌరీశెట్టి వినోద్,జల్లెల శ్రీనివాస్ యాదవ్ , ఆకుల సాయి,మద్దెల భానుప్రతాప్,నవనతన్ కుమార్,గుణ,గుమ్మడెల్లి హరీష్, జగదీష్,తుపాకుల సాయి,గణేష్,ప్రసన్న, క్షారు,కరీం,అరుణ్ నాయక్,ఎంపీ వద్దిరాజును గజమాలతో సన్మానించి భారీ కేక్ ను కట్ చేయించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు.పుర ప్రముఖులు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, పాల్వంచ రామారావు,పులిపాటి ప్రసాద్,జక్కుల లక్ష్మయ్య తదితరులు శాలువాలతో సత్కరించి ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల సందర్భంగా "వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి", "హ్యాపీ బర్త్ డే టు రవన్న","లాంగ్ లివ్ లాంగ్ లివ్ రవిచంద్రన్న లాంగ్ లివ్ ","జిందాబాద్ జిందాబాద్ వద్దిరాజు రవన్న జిందాబాద్" అనే నినాదాలు మిన్నంటాయి.పలు సంఘాలు, దినపత్రికల ప్రతినిధులు ఎంపీ రవిచంద్ర చేత నూతన సంవత్సర కేలండర్స్,డైరీస్ ఆవిష్కరింపజేశారు. ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు సుమారు 5వేల మంది హాజరై భోజనాలు చేశారు.









# కమ్యూనిస్టులు ప్రజారక్షకులు

**-పేదల కోసం పరితపించిన నేత సామ్యానాయక్.**







**కారేపల్లి, జనవరి 24, ప్రజా జ్యోతి:**

ప్రజాచైతన్యంతోనే సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని, ఆలాంటి ప్రజా చైతన్యాన్ని పాలకులు నిర్వీర్యం చేసే కుట్రను సాగిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. కారేపల్లి మండలం సామ్యాతండాలో సీపీఐ(ఎం) నేత సొసైటీ మాజీ చైర్మన్ వాంకుడోత్ సామ్యానాయక్ సంస్మరణ సభ శుక్రవారం పార్టీ మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యతన జరిగింది. ఈసభలో పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ పాలకులు తమ అధికారంకోసం హామీలతో ప్రజలను మభ్యపుచ్చే ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. ఆ మాయలో ప్రజల వెంటే ఉండి ప్రజాసమస్యలపై పోరాడుతున్న శక్తుల శ్రమకు ఫలితం లభించటం లేదన్నారు. కమ్యూనిస్టులు ప్రజారక్షకులని, వారిని ప్రజలు రక్షించుకోవాలని కోరారు. పేదల కష్టాలను తీర్చటానికి పరితపించిన నేత వాంతుడోత్ సామ్యానాయక్ అని కొనియాడారు. చదువు లేక పోయిన సమాజంలో జరిగే అణచివేతకు ఎదురునిలిచిని నిస్వార్ధ జీవి అని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సొసైటీ చైర్మన్‌గా రైతులకు నిష్పక్షపాతంగా సేవలందించి అందరికి ఆదర్శంగా నిలిచిన జననేత అని అన్నారు. ఏసమస్య వచ్చినా తానున్ననంటూ జనం కోసం పని చేసిన నాయకుడు కాబట్టే ఆయన జీవించి ఉండగానే అయన ఉన్న ఊరు సామ్యాతండాగా మారిందన్నారు. తుదికంటా కమ్యూనిస్టుగా నిలబడి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంతకుముందు సామ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈకార్యక్రమంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్ర, జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల నాయకులు వజ్జా రామారావు, భానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య, రేగళ్ల మంగయ్య, మద్దెల నాగయ్య, ముక్క సీతారాములు, భూక్య తోప్య నాయక్, వేముల రామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గాంధీ, నాగండ్ల జగన్, వీరునాయక్, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకలు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## జనవరి 28న ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యూ విలీన సభను జయప్రదం చేయండి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిఎస్యు పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి . మహేష్, బోనగిరి మదు, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాయకుడు హరిజ్ఞ మాట్లాడుతూలి గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బిజెపి పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల గొంతు కోస్తుందన్నారు. ఇటీవలే బీహార్ లో పేపర్ లీకేజీ అయ్యి లక్షలాదిమంది విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేశారన్నారు. విద్యార్థులకు బోధించే సిలబస్ లో మూఢనమ్మకాలను ప్రేరేపించే బాణామతి, చేతబడి, జ్యోతిష్యం లాంటి అంశాలను చొప్పిస్తుందన్నారు. మతోన్మాద ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని విద్యార్థులుగా దీనిని తిప్పి కొట్టాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఉందన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ చిన్న చిన్న సమస్యలను కూడా విద్యా కమిషన్కు ముడి పెట్టడం వల్ల కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. వేలాది పాఠశాలలను మూసి వేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. PDSU ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ నాయకులు ధనుశ్రీ సాగర్ సంపత్ పవన్ భాను తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ రచ్చగా జరిగిన గ్రామసభ

**-కాంగ్రెస్- బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం**





**పెనుబల్లి, జనవరి 24, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండల కేంద్రంలోని వీఎం బంజర గ్రామంలో గురువారం గ్రామసభ జరుగుతుండగా కాంగ్రెస్-బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. అర్హుల జాబితాపై తీవ్ర వాగ్వాదం జరిగింది. గత పదిహేను రోజుల క్రితం బీఆర్ఎస్ లో ఉండి కాంగ్రెస్ లో చేరిన నాయకుడికి బిఆర్ యస్ పార్టీ నేతకు మధ్య వివాదం చెలరేగింది. ఇద్దరు ఒక్కరిపై ఒక్కరు దాడి చేసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే పోలీసులు అక్కడి వాతావరణాన్ని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తుండగా లీడర్ల హద్దులు మీరారు. గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా నాయకుల మధ్య ద్వేశాలు పెరుగుతున్నాయి. ఘర్షణలకు కారణం మొన్నటి వరకు బీఆర్ఎస్ లో ఉండి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి మధ్యనే వివాదాలు కొనసాగుతున్నాయి. నిన్నటి నుంచి ఈ సభల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామాల్లో జరుగుతున్న గ్రామ సభల్లో నేతల మధ్య వాగ్వావాదాలు, ఘర్షణలు జోరుగా కొనసాగుతునే ఉన్నాయి.